రాంబాబు తరలిరాగా.. జనం వెంట కదలిరాగా








రాష్ట్ర జలవనరుల శాఖమంత్రి, సత్తెనపల్లి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి రాంబాబు నామినేషన్ ఆద్యంతం జన సందోహం నడుమ సాగింది. పార్టీ శ్రేణులు, ప్రజలు బ్రహ్మరథం పడుతూ నామపత్రాల సమర్పణకు రాంబాబును సాగనంపారు. ర్యాలీకి ముందు దేవరంపాడు నుంచి సత్తెనపల్లిలోని రిటర్నింగ్ అధికార కార్యాలయానికి వచ్చిన సందర్భంలో పలు ఆసక్తికర సన్నివేశాలు చోటుచేసుకున్నాయి. - సత్తెనపల్లి

క్లుప్తంగా

22 మంది అభ్యర్థులు .. 38 నామినేషన్లు

సత్తెనపల్లి: సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు గురువారం 8 నామినేషన్లు దాఖలయ్యాయి. ఈనెల 18 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కాగా గురువారం నామినేషన్ల ప్రక్రియ ముగిసే నాటికి మొత్తం 22 మంది అభ్యర్థులు 38 నామినేషన్లను దాఖలు చేశారు. వారిలో వైఎస్సార్ సీపీ నుంచి అంబటి.రాంబాబు, ఎం డూరి ఉపేష్ చంద్ర, టీడీపీ నుంచి కన్నా లక్ష్మీ నారాయణ , కాంగ్రెస్ తరఫున చుక్కా చంద్ర పాల్ ఉన్నారు. నవీన్‌బాబు పేరుపోగు (బహుజన సమాజ్ పార్టీ), నాగేశ్వరరావు రంగిశెట్టి (పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా), వెంకట రమణ గోదా (జాతీయ జనసేన), జొన్నలగడ్డ విజయకుమార్ (జై భీమ్ రావు భారత్), కూరపాటి దావీదు రాజు(తెలుగు రాజ్యాధికార సమితి), షేక్ దరియా వలి(జై భారత్ నేషనల్ పార్టీ), యామోజీ హనుమంతరావు (యోగ తులసి పార్టీ) ఉన్నారు. అలాగే స్వతంత్ర అభ్యర్థులుగా షేక్ దరియావలి, శూలం రాజ్యలక్ష్మి, మేకల వేణుమాధవ్ రెడ్డి, బొర్రా వెంకట అప్పారావు, జక్రయ.కందుకూరి, ఎల్ రవికుమార్, పాడి.మణికంఠ, తోట వెంకటేశ్వరరావు, మేకల సుబ్బారావు, పాతకోట రమేష్, (గోవింద రమేష్ బాబు), గద్దం రాంబాబులు నామినేషన్లు వేశారు.ఈ నెల 26న పరిశీలన, 26 మధ్యాహ్నం 3 గంటల నుంచి 29 వరకు నామినేషన్ల ఉప సంహరణ ప్రక్రియ జరగనుంది. 29 మధ్యాహ్నం 3 గంటలకు బరిలో నిలిచే అభ్యర్థుల తుది జాబితాను అధికారులు ప్రకటించనున్నారు.

చివరి రోజు 18 మంది...

ముగిసిన నామినేషన్ల సమర్పణ ఘట్టం

పెదకూరపాడు: నామినేషన్ల పర్వంలో భాగంగా చివరిరోజు గురువారం పెదకూరపాడు శాసనసభ నియోజకవర్గ పరిధిలో 18 మంది నామినేషన్లు వేశారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నంబూరు శంకరరావు సెట్ దాఖలు చేశారు. ఆయన సతీమణి నంబూరు వసంతకుమారి, కుమారుడు నంబూరు కళ్యాణ్ చక్రవర్తి మరో సెట్ వేశారు. టీడీపీ తరఫున భాష్యం ప్రవీణ్ మూడు సెట్లు, ఆయన సతీమణి భాష్యం లావణ్య రెండు సెట్లను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. కాంగ్రెస్ నుంచి పమిడి నాగేశ్వరరావు,బహుజన సమాజ్ పార్టీ తరఫున వరగాని ఏడుకొండలు పత్రాలను అందించారు. స్వతంత్ర అభ్యర్థులుగా చెన్నరెడ్డి సాయిరెడ్డి, కంచేటి సాయిబాబు, భాష్యం నవీన్, అంకమ్మరావు, శ్రీదేవి, మురళికృష్ణనాయక్, బొంతా వెంకటచంద్ర శేఖర్, సింగరయ్య, రేపూడి ప్రభుదాస్, రేపూడి అరుణలు నామినేషన్లు వేశారు. భారతచైతన్య యువజన పార్టీ తరఫున అలా రామకృష్ణరావు అభ్యర్థిత్వ పత్రాలను ఆర్వోకు సమర్పించారు.

మాదిగలు జగనన్నకు అండగా నిలవాలి



అమరావతి: అభివృద్ధి, సంక్షేమంతోపాటు మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన జగనన్నకు రాష్ట్రంలోని మాదిగలంతా అండగా నిలవాలని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎస్సీ విభాగ నాయకుడు యెడ్లూరి దాసు విజ్ఞప్తి చేశారు. గురువారం రాత్రి మండల పరిధిలోని వైకుంఠపురం, మల్లాది, మునగోడు గ్రామాల్లో మాదిగ సోదరులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాసు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ తమకే సాధ్యమంటూ బీజేపీ, టీడీపీ కూటమి ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేవలం ఓటు బ్యాంకుగానే మాదిగలను చూస్తున్నారని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ కేంద్రప్రభుత్వం చేతుల్లో ఉందని, కేంద్రాన్ని శాసించే స్థాయికి ఎదిగితే మెడలు వంచి వర్గీకరణ చేయించవచ్చునని జగన్‌మోహనరెడ్డి మొదటి నుంచి చెబుతున్నారన్నారు. సమావేశంలో మునగోడు సర్పంచ్ బంకా విష్ణు, కంభంపాటి ఇశ్రాయేలు, పాటిబండ్ల రమేష్, తేజా, శివబాబు తదితరులు పాల్గొన్నారు.

నాగవరంలో నంబూరు సోషల్ మీడియా టీం ప్రచారం

ఎమ్మెల్యే నంబూరు శంకరరావును గెలిపించాలంటూ అభ్యర్థన



నాగవరం(క్రోసూరు): నాగవరంలో సంక్షేమం, అభివృద్ధి కోసం రూ.19.88 కోట్లను జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కేటాయించిందని ,అందులో రూ.13.18 కోట్లు బటన్ నొక్కి అందించడం జరిగిందని నంబూరు సోషల్ మీడియా టీం తెలిపింది. నాగవరంలో గురువారం సాయంత్రం శంకరన్న కోసం కార్యక్రమంలో భాగంగా మండల సోషల్‌మీడియా టీం ఎన్నికల ప్రచారం చేపట్టింది. పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరుశంకరరావు సారథ్యంలో జరిగిన ప్రజాసంక్షేమాన్ని వివరించారు. ప్రాథమిక మౌలిక వసతుల కల్పనలో 2019కు ముందు, అనంతర పరిస్థితులను ప్రజలు గమనించాలని బృంద సభ్యులు కోరారు. గ్రామాభివృద్ధికి కృషి చేసిన నంబూరు శంకరరావుకు మరోసారి అవకాశం కల్పించి మంచి భవిష్యత్తుకు నాంది పలకాలని వారు ప్రజలను అభ్యర్థించారు.

వైఎస్సార్ సీపీలోకి.. అమరావతి టీడీపీ నాయకులు

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో చేరిక



టీడీపీ నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



లేమల్లె టీడీపీ శ్రేణులను వైఎస్సార్ సిపీ లోకి అహ్వానిస్తున్న నంబూరు వసంతకుమారి

అమరావతి: సీఎం జగన్‌మోహనరెడ్డి హయాంలో జరిగిన సంక్షేమాభివృద్ధికి ఆకర్షితులై అమరావతి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు, నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. గురువారం క్రోసూరులోని నియోజవకవర్గ పార్టీ కార్యా లయంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వైఎస్సార్ సీపీ గూటికి చేరారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు. చేరినవారిలో వి.తిమోతి, వి.స్టీవెన్,బి. శాంసన్, ఉదారు లక్ష్మణ్, ఎస్‌కె. చాన్‌భాషా, ఎస్‌కె నాగుల్ షరీఫ్, నేతుల కోటేశ్వరరావు, నేతుల సాంబశివరావు, పెద్దిబోయిన బసవయ్య, బొంత వీరబాబు, పసుపులేటి రామనాథ్ తదితరులున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా ఉంటుందన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి అందరూ సమష్టి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు నిమ్మా విజయ సాగర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

నంబూరి వసంతకుమారి సమక్షంలో చేరిక

అమరావతి: మండల పరిధిలోని లేమల్లె గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెదకూరపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పార్టీ నాయకురాలు నంబూరు వసంతకుమారి సమక్షంలో చేరారు. ఈనెల 24 రాత్రి గౌడకాలనీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో 30 కుటుంబాలకు చెందిన ప్రతినిధులు వసంతకుమారి సారథ్యంలో పార్టీ బాటపట్టారు. చేరిన వారిలో కోసూరి శ్రీహరి గౌడ్, తాత శ్రీనువాస్ గౌడ్, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, కోసూరి సైదులు మాస్టారు గౌడ్ (రిటైర్డ్), తాత రామారావు గౌడ్,జంపాని సాయి చంద్ గౌడ్, కోసూరి నాగ వెంకటేశ్ గౌడ్, శ్రీరామ వెంకటేశ్ బాబు గౌడ్, క్రోసూరు శ్రీధర్ బాబు గౌడ్, శ్రీరామ నిఖిల్ గౌడ్, మరీది రమేష్ గౌడ్, తుళ్లూరు అనిల్ గౌడ్, తాత పాండు గౌడ్ ,పలగాని వెంకటేశ్ గౌడ్ కోసూరి సుబ్బారావు గౌడ్ ,క్రోసూరు నరసింహారావు గౌడ్ ,క్రోసూరు యామిన్ కుమార్ గౌడ్ ,గాలి శ్రీను గౌడ్ ,గాలి వినాయక శంకర్ గౌడ్ ,చిత్తలూరి నరసింహ రావు గౌడ్,క్రోసూరు జగదీష్ గౌడ్,గురవయ్యగౌడ్,,వెంకటేశ్ గౌడ్ ,శేఖర్ గౌడ్ ,తాతా రమేశ్ గౌడ్ ,మరీదు పూర్ణయ్య గౌడ్ ,క్రోసూరి సాంబశివరావు గౌడ్,కోసూరు వెంకట స్వామి గౌడ్ లతోపాటు మొత్తం 30కుటుంబాల వారు పార్టీలో చేరారు. కార్యక్రమంలో మంచికలపూడి వీర రాఘవయ్య, ఉగ్గం యలమందయ్య, కూరపాటి వాసు, వర్లశ్రీను, చిలకా నాగులు, దేవసహాయం, సైదావలి, రహమాన్, తదితరులతో పాటు కార్య కర్తలు అభిమానులు పాల్గొన్నారు.

దోమలకు దూరంగా ఉండండి



ముప్పాళ్ళలో మలేరియా అవగాహన ర్యాలీలో పాల్గొన్న అధికారులు



క్రోసూరులో మలేరియాపై ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ముప్పాళ్ళ: దోమల ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా మలేరియా అధికారి రవీంద్రరత్నాకర్ సూచించారు. ప్రపంచ మలేరియా దినోత్సవంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధ్వర్యంలో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతి శుక్రవారం పరిసరాల్లో నీటి నిల్వలను తొలగించాలని, అలా చేయడం వల్ల దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్ సూచించారు. ర్యాలీలో వైద్యులు వి.జయకృష్ణ, సామాజిక ఆరోగ్య అధికారి పి.ఆంజనేయులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రోసూరు: మలేరియా దినోత్సవ ర్యాలీ క్రోసూరులో సాగింది. పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ బాల అంకమ్మబాయి ర్యాలీని ఉద్దేశించి మాట్లాడారు. వాడిన సీసాలు, ప్లాస్టిక్ కవర్లు, డిస్పోజల్ వస్తువులను ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యురాలు సిరి చందన, సామాజిక ఆరోగ్య అధికారి సాంబశివరావు, మలేరియా ఉప విభాగ అధికారి షేక్ బేగ్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మేముసైతం మీవెంటే

- వైఎస్సార్ సీపీలోకి వేల్పూరు, ఓర్వకల్లు, రుద్రవరం గ్రామస్తులు
- సాదరంగా ఆహ్వానించిన ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



వైఎస్సార్ సీపీలో చేరినవారితో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్



కస్తలలో పార్టీలోచేరిన వారితో.....



అచ్చంపేటలో పార్టీలో చేరిన వారితో....

అచ్చంపేట: మేము సైతం మీ వెంటే నడుస్తాం ..మీతోనే ఉంటాం..మంచిచేసే జగనన్నకే మద్దతిస్తాం అంటూ గ్రామ గ్రామాన టీడీపీ, జనసేన పార్టీల కార్యకర్తలు వైఎస్సార్ సీపీ బాటపడుతున్నారు. బుధవారం రాత్రి వేల్పూరు, ఓర్వకల్లు, రుద్రవరం, కోనూరు, కస్తల గ్రామాల్లో ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్యే నంబూరు శంకరరావులు ప్రచారం నిర్వహించారు. ఈమేరకు ఆయా గ్రామాల్లో వారికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గ్రామాలకు వెళ్లగానే స్వచ్ఛందంగా మేము మీతోనే ఉంటామంటూ సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులు ఎదురు రావడాన్ని చూసి అనిల్ కుమార్ యాదవ్, శంకర రావు అమితానందం వ్యక్తం చేశారు. వారంతా మీ విజయం కోసం పనిచేస్తామని, అత్యధిక మెజార్టీతో గ్రామాల్లో వైఎస్సార్ సీపీ జెండాను ఎగరేస్తామని చెప్పారు.

వేల్పూరులో....

మండలంలోని వేల్పూరులో టీడీపీకి చెందిన 30కుటుంబాల వారు వైఎస్సార్ సీపీలో చేరారు. ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే నంబూరు శంకరరావులు వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. పార్టీలో చేరినవారిలో టి.వెంకయ్య, ఎం.వెంకటనర్సయ్య, గోపి, రాంబాబు, రమేష్, కిషోర్, మణికంఠ, అంజమ్మ, కొండమ్మ, పూర్ణమ్మ, వెంకటరావమ్మ, రమణ, జయమ్మ, చిన్న వెంకటరావమ్మ, జ్యోతి, ప్రభావతి, గుర్రమ్మ, అంజమ్మ, శ్రీను, వీర్రాజు, కాటంరాజు, భవానీ, శ్రీలక్ష్మి, శివపార్వతి, లక్ష్మీతిరుపతమ్మ, సామ్రాజ్యం , కొండయ్య, కోటయ్య, ఋషియ్య, వెంకటేష్‌యాదవ్, గోపికృష్ణ, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, మణికంఠ, గంగయ్య, కొండ, వెంకటరావు, రామారావు, కోటేశ్వరరావు తదితరులున్నారు.

ఓర్వకల్లులో....

మండలంలోని ఓర్వకల్లులో టిడీపీ, జనసేన పార్టీలనుంచి పలువురు వైఎస్సార్ సీపీలో చేరారు. వీరిలో పంచాయతీ వార్డు సభ్యుడు రాచకుంట్ల నాగయ్య, డొంకల సాంబయ్య, చెమట హనుమంతరావు, లక్ష్మయ్య తదితరులున్నారు. రుద్రవరం నుంచి ఆవుల ధనరావు తన అనుచరులతో వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి అనిల్‌కుమార్ యాదవ్, నంబూరు శంకరరావులు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

అచ్చంపేటలో....

అచ్చంపేటకు చెరిన టీడీపీ కార్యకర్తలు ఎర్రమాల సాంబ, నాగరాజు, జెర్రిపోతు మునలయ్య, సాంబయ్య, కోటేశ్వరరావు తదితరులు వైఎస్సార్ సీపీలో చేరారు. ఎమ్మెల్యే నంబూరు , ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు.

ఘనంగా నల్లంత ఆంజనేయ స్వామి తిరునాళ్ల



రొంపిచర్ల: మండలంలోని మాచవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ నల్లంత ఆంజనేయస్వామి 42 వార్షికోత్సవ తిరునాళ్ల వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మహిళా భక్తులు వందలాది మంది ఉదయం నుండే ఆలయానికి చేరుకొని ప్రదక్షిణలు నిర్వహించి ప్రాంగణంలో పొంగళ్లు చేశారు. స్వామి వారికి నైవేద్యాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. రైతులు తమ పశుసంపదైన ఆవులు, మేకలు, పాడి గేదెలు, అరకటెద్దులను దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. దేవాలయంలో హరేరామ హరే కృష్ణ, కృష్ణకృష్ణ హరేహరే భజనా కార్యక్రమాలు నిర్వహించారు. తిరునాళ్లలో రొంపిచర్ల పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

హారతులు...ఆశీస్సులు

అంబటి రాంబాబు నామినేషన్ కు అపూర్వ ఆదరణ



అంబటి రాంబాబుకు హరతి పడుతున్న సతీమణి విజయలక్ష్మి

సత్తెనపల్లి,రాజుపాలెం,ముప్పాళ్ళ:: సత్తెనపల్లి నియోజకవర్గానికి వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా అంబటి రాంబాబు నామినేషన్ వేసే ముందు మండలంలోని దేవరంపాడు కొండపై శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం కుటుంబ సమేతంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రచార రథంపై భారీ ర్యాలీగా నామపత్రాల సమర్పణకు బయలుదేరారు. మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరిచంద్రమౌళి, జెడ్పీటీసీ దొంతిరెడ్డి సునీతశ్రీనివాసరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, సర్పంచ్‌లు సానికొమ్ము వెంకట సుబ్బమ్మ శ్రీనివాసరెడ్డి, పులిబండ్ల అశోక్, మాజీ సర్పంచ్ బండి కోటినాగిరెడ్డి, జీడీసీఎంసీ పాలవాయి ఆదినారాయణ, ఎస్‌కె జరీనాసాదుల్లా, ఎస్‌కె బాషా, కొర్రకూటి వెంకాయమ్మశ్రీనివాసరావు, ప్రత్తిపాటి దీనమ్మకోటేశ్వరరావు, దేవస్థానం చైర్మన్ శ్యామకూరి శ్రీనివాసరావు తోట మోహన్‌రావు, మాజీ ఎంపీపీ పులిబండ్ల వెంకటేశ్వర్లు, ర్యాలీలో పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ ప్రతిష్టా మహోత్సవం



పోలేపల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండరామస్వామి ఆలయం

దుర్గి : మండలంలోని పోలేపల్లి గ్రామంలో శ్రీ కోదండరామస్వామి ఆలయంలో సీతారాములు, ఆంజనేయ స్వామి మూలవిరాట్‌ల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. విజయవాడ భువనేశ్వరి పీఠాధిపతులు పరమహంస హరి వజ్రాచార్యులు శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి స్వామి చేతుల మీదుగా ఆలయంలో విగ్రహాలను సీతారామ, లక్ష్మణ విగ్రహాలతో పాటు, ఆలయం ముందు ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టను నిర్వహించారు. గ్రామస్థులు దాదాపుగా రూ. 80లక్షలకు పైగా వ్యయంతో ఆలయ నిర్మాణాన్ని చేపట్టారు. గత ఐదు రోజులుగా 18 మంది ఋత్వికులతో వేదమంత్రోఛ్చారణల నడుమ యజ్ఞాలు నిర్వహించారు. వేద పండితులు వెంపటి వంశీకృష్ణ శర్మ, జి కాశీ కోటేశ్వరశర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 11గంటల నుంచి మహా అన్నదాన కార్యక్రమంలో గ్రామస్థులతో పాటు, వేలాదిమంది స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు వెంపటి పురుషోత్తమ శర్మ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు బూసాని వెంకటరాజు, బూసాని జానకయ్య, నామసాని సత్యనారాయణ, బూసాని చిన రామచంద్రయ్య, ఎంపీటీసీ నామసాని ఆంజనేయులు పాల్గొన్నారు.

అటు సతీమణి.. ఇటు తనయ

- ప్రచారంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సతీమణి వసంతకుమారి, తనయురాలు తులసి రమా
- పార్టీలోచేరిన టీడీపీ నాయకులు



88త్యాళ్లూరులో వసంతకుమారి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన గ్రామ టీడీపీ కార్యకర్తలు



88త్యాళ్లూరులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తులసిరమా

88త్యాళ్లూరు(క్రోసూరు): వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తేనే పేదలందరికీ న్యాయం జరుగుతుందని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు సతీమణి వసంత కుమారి, కుమార్తె తులసి రమా అన్నారు. మండలం లోని 88 తాళ్లూరు లో గురువారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భారీగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు నంబూరు వసంత కుమారికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా నంబూరు వసంత కుమారి మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి హామీని సీఎం జగన్ నెరవేర్చారన్నారు. కరోనా కష్టకాలంలోనూ సంక్షేమ పథకాలు అందించారన్నారు. అక్కచెల్లమ్మలకు ఆసరా కల్పించారన్నారు. అన్నదాతలకు భరోసా ఇచ్చారన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నారన్నారు. ఎమ్మెల్యేగా నంబూరు శంకరరావు కూడా 2019 పెదకూరపాడు నియోజకవర్గంలో ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు.

టీడీపీని వీడి..వైఎస్సార్ సీపీలో చేరి..

ఈ సందర్భంగా నంబూరువసంతకుమారి సమక్షంలో గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు కె. తిరుపతిరావు, కె. రామకృష్ణ ఆదిలక్ష్మి, గోవిందమ్మ, సామ్రాజ్యం, త్రివేణి, రాంబాబు, నరసింహారావు, సింహాద్రి తదితరులు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా స్వా గతించారు. అందరూ సమష్టిగా నంబూరు శంకరరావు, ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని పులుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు అత్తోట అప్పారావు, వేజండ్ల రవి, పట్టీల శ్రీనివాసరావు,పాల్గొన్నారు.

అమరావతి: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా కార్యకర్తలు ముందుకు సాగాలని పార్టీ నియోజకవర్గ నాయకురాలు, నంబూరు శంకరరావు సతీమణి వసంతకుమారి కోరారు. గురువారం మండెపూడిలో ఇంటింటి ప్రచారంలో ఆమె పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. పేద విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించాలని, రైతే రాజు కావాలని, పేదవాడు ఉన్నతంగా బతకాలనే తపనతో సీఎం జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిందన్నారు. పేదల కష్టాలు తెలిసిన జగనన్న మళ్ళీ ముఖ్యమంత్రి కావాలంటే ప్రతిఒక్కరూ అండగా నిలవాలన్నారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాలు టీడీపీ ప్రభుత్వ హయాంలో పూర్తిగా కుంటుపడ్డాయన్నారు. పేదలందరూ విద్యావంతులైతే గ్రామం, రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తాయనే లక్ష్యంతో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పని చేసిందన్నారు.ఇది కొనసాగాలంటే మరోసారి అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేసి పార్టీకి విజయం చేకూర్చాలని ఆమె కోరారు. అనంతరం స్థానిక ఎస్సీ బీసీ కాలనీతో పాటు పలు వీధుల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు, కోట హరిబాబు, నంబూరు బాబూరావు, నాయుడు రాంబాబు, అలా లక్ష్మీనారాయణ, వీర రాఘవయ్య, అళ్ల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల పరిశీలకులుగా సర్వేశ్వర నరేంద్ర

సత్తెనపల్లి: సత్తెనపల్లి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులుగా ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన ఐఆర్‌ఎస్ అధికారి మురె సర్వేశ్వర నరేంద్రను ఎన్నికల కమిషన్ నియమించింది. ఈమేరకు ఆయన సత్తెనపల్లి రిటర్నింగ్ అధికారి వి.మురళీకృష్ణను గురువారం కలిసారు.